ముఖ్యమంత్రి 'అసహాయ' నిధి!

- నిలిచిపోయిన సీఎంఆర్ఎఫ్ చెల్లింపులు
- పెండింగ్ ఫైళ్లకు కలగని మోక్షం
- కొత్త అర్జీల స్వీకరణకు నిరాకరణ
- సాయం కోసం అభాగ్యుల ఎదురుచూపు
- కొత్త ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

నిజామాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి సంకెళ్లు పడ్డాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక చెల్లింపులు పూర్తిగా నిలిచిపోవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులు విలవిల్లాడుతున్నారు. ఈ విషయంలో మానవీయకోణంలో నిర్ణయం తీసుకోవాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నెలరోజులు దాటినా పెదవి విప్పకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిధులు మంజూరయ్యేవి. ఇప్పుడీ విషయంలో స్పందించేవారు లేక సాయం కోసం ఎదురుచూస్తున్న పేదలు అల్లాడిపోతున్నారు.

కుప్పలుగా పెండింగ్ ఫైళ్లు

సీఎంఆర్ఎఫ్ కోసం ఇప్పటికే అర్జీలు పెట్టుకున్న వారు సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. దవాఖానల్లో చికిత్సలు పొంది ఒరిజినల్ బిల్లులతో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు సిఫార్సు చేయించుకున్న వారెందరో అప్‌డేట్ కోసం నిరీక్షిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం గత అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదలయ్యాక సీఎంఆర్ఎఫ్ ప్రక్రియ నిలిచిపోయింది. డిసెంబరులో కొత్త ప్రభుత్వం కొలువుదీరినా ఇప్పటి వరకు పెండింగ్ ఫైళ్లు పరిష్కారానికి నోచుకోవడం లేదు. కొత్త దరఖాస్తులను స్వీకరించడం లేదు.

స్టేటస్ తెలియక అయోమయం

సీఎంఆర్ఎఫ్‌కు బాధితులు దరఖాస్తు చేసుకున్న తర్వాత విచారణ జరిగేది. బిల్లులను దవాఖానల్లోని రికార్డులతో పోల్చిచూసేవారు. అంతా ఓకే అనుకుంటే ఫైళ్లను సీఎం కార్యాలయానికి పంపేవారు. ఆ తర్వాత సాయాన్ని మంజూరు చేసేవారు. ఇందుకు తెల్లరేషన్‌కార్డును కూడా ప్రాతిపదికగా తీసుకునేవారు. ప్రభుత్వం మారాక ఈ ప్రక్రియ నిలిచిపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

ఇగ అస్తది, అగో అస్తది అంటున్రు

ఐదు నెలల క్రితం కడుపులో కణతికి ఆపరేషన్ చేయించుకుంటే రూ. 65 వేలు బిల్లు అయింది. ఈ బిల్లుతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసిన. కానీ, ఇప్పటికీ డబ్బులు రాలే. ఇదేమని అడిగితే ప్రభుత్వం మారింది, టైం పడుతుందని చెప్తున్నారు.

- ధర్మారెడ్డిగారి దుర్గారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలం, కామారెడ్డి జిల్లా

ఒరిజినల్ బిల్లులన్నీ పెట్టినా

సెప్టెంబర్‌లో కిడ్నీ సమస్యకు ఆపరేషన్ జరిగింది. రూ. 80 వేలు అయింది. ఒరిజినల్ బిల్లులన్నీ పెట్టి అప్లై చేసిన. ఇప్పటికీ సాయం అందలే. అస్తదా?రాదా? అర్థమైతలేదు. కొత్త ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి పేదలకు మంచి చేయాలి.

- కోమటిపల్లి కృష్ణాగౌడ్, మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలం, కామారెడ్డి జిల్లా

సీఎంఆర్ఎఫ్ డబ్బులు రాక అవస్థలు

మా అమ్మ అనారోగ్యంపాలైతే రూ. 3 లక్షలు పెట్టి ప్రైవేటు దవాఖానలో వైద్యం చేయించా. సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నా. ఇంతవరకు చెక్కు రాలే. గతంలో మా ఊళ్లోనే చాలామందికి డబ్బులు అచ్చినయ్. ఇప్పుడు నాకు మాత్రం రాలే.

- సోమశేఖర్, మైలారం, దర్పల్లి మండలం, నిజామాబాద్ జిల్లా

పెట్టుబడి సాయం.. తీరుబడిగా!

- నత్తనడకన రైతుబంధు సాయం పంపిణీ
- మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం
- పలుమార్లు స్పష్టం చేసిన సీఎం రేవంత్
- నెల రోజుల్లో ఎకరంన్నర రైతులకే జమ
- ఇంకా చెల్లించాల్సింది రూ.6,500 కోట్లు
- కేసీఆర్ హయాంలో సంక్రాంతి నాటికే పూర్తి

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు పెట్టుబడి సాయం పంపిణీ ఆలస్యమయ్యేలా కనిపిస్తున్నది. ప్రస్తుత పంపిణీ తీరు, సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు గమనిస్తే ఇదే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రైతుబంధు పంపిణీని గత ప్రభుత్వం డిసెంబర్ 28న మొదలుపెట్టి మార్చి వరకు పంపిణీ చేసేదంటూ సీఎం పలుమార్లు పేర్కొన్నారు. దీనినిబట్టి చూస్తే రైతుబంధు పంపిణీకి తొందరేమీ లేదని, తమకు కూడా మార్చి వరకు సమయం ఉందన్న సంకేతాలు పరోక్షంగా ఇచ్చారు. అందులో భాగంగానే రైతుబంధు పంపిణీ నత్తనడకన సాగుతున్నది. మొత్తం పంపిణీని మార్చి నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిసింది.

ఇవ్వాల్సింది 7600 కోట్లు.. ఇచ్చింది వెయ్యి కోట్లు

యాసంగి రైతుబంధు సాయం కింద సుమారు 70 లక్షల మంది రైతులకు రూ. 7,600 కోట్లు జమ చేయాల్సి ఉంది. డిసెంబర్ 9న రైతుబంధు పంపిణీని సీఎం అట్టహాసంగా ప్రారంభించారు. ఆ తర్వాత 15 రోజుల వరకు మళ్లీ పంపిణీ ఊసులేదు. ఈ నెల రోజుల్లో ప్రభుత్వం ఎకరంన్నర వరకు భూమి గల రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం జమ చేసింది. ఇప్పటి వరకు మొత్తం 30 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం జమ చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా వెల్లడించారు. మొన్నటి వానకాలం లెక్కల ప్రకారం రెండెకరాలున్న రైతులే 40 లక్షల మంది వరకు ఉన్నారు. వీరికి గత సీజన్‌లో సుమారు రూ. 2వేల కోట్లు పంపిణీ చేశారు. ఇందులో ఎకరం రైతులు 22.55 లక్షలమంది ఉండగా వీరికి రూ. 642 కోట్లు జమ చేసింది. ఈ లెక్కన చూసుకుంటే ప్రభుత్వం ఇప్పటి వరకు 30 లక్షల మంది రైతులకు రూ. 1000 కోట్ల లోపే పెట్టుబడి సాయాన్ని పంపిణీ చేసినట్టు లెక్క. గత వానకాలం సీజన్‌లో కేసీఆర్ ప్రభుత్వం 70 లక్షల మంది రైతులకు రూ. 7,624 కోట్లను పెట్టుబడి సాయం కింద వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ లెక్కన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా 40 లక్షల మంది రైతులకు సుమారు రూ. 6,600 కోట్లు పంపిణీ చేయాల్సింది ఉంది.

సంక్రాంతిలోపు పంపిణీ చేసిన కేసీఆర్ సర్కారు

రైతుబంధు సాయాన్ని గత ప్రభుత్వం డిసెంబర్ 28న మొదలుపెట్టి మార్చి నెల వరకు పంపిణీ చేసిందంటూ సీఎం రేవంత్ పలుమార్లు వ్యాఖ్యానించారు. వాస్తవం మాత్రం అదికాదు. యాసంగి సీజన్‌కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం సకాలంలోనే పెట్టుబడి సాయాన్ని రైతులకు అందించింది. డిసెంబర్ 28న ప్రారంభించి సంక్రాంతి నాటికి అర్హులైన రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయాన్ని జమ చేసింది. కొంత ఆలస్యమైనా జనవరి చివరినాటికి పంపిణీ పూర్తి చేసేది. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ సకాలంలో రైతుబంధు పంపిణీ చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కింది. ప్రస్తుత ప్రభుత్వం డిసెంబర్ 9న పంపిణీ ప్రారంభిస్తే నెల రోజులు గడిచినా రెండెకరాల రైతులకు రైతుబంధు జమ కాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

రూ.23.50 కోట్లు ఇవ్వండి

- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ ప్రతిపాదనలు

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): బోర్డు నిర్వహణ కోసం ఈ ఏడాది రూ.23.50 కోట్లు కావాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) తెలుగు రాష్ట్రాలకు ప్రతిపాదించింది. కొంతకాలంగా ఇరు రాష్ట్రాలు నిధులు విడుదల చేయకపోవడంతో బోర్డు నిర్వహణకు, జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. ఈ తరుణంలో ఈ ఏడాదికి బోర్డు నిర్వహణకు రూ.23.50 కోట్లు కావాలని ప్రతిపాదించారు. అందులో ఉద్యోగుల వేతనాలకే రూ.12.70 కోట్లు, బోర్డు కార్యాలయాన్ని విశాఖకు తరలించడానికి రూ.2 కోట్లు అవసరం అవుతాయని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల పలు ఔట్‌లెట్లపై నీటి ప్రవాహాలను లెక్కించేందుకు టెలిమెట్రీల ఏర్పాటుకు రూ.4.75 కోట్ల ఖర్చవుతుందని కేఆర్ఎంబీ ప్రతిపాదించింది. ఇలా మొత్తం రూ.23.50 కోట్లు అవసరమవుతాయని తేల్చింది.

పత్రికా ప్రకటన

PUB/0035

భారత ప్రభుత్వం
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
రైల్వే సేఫ్టీ కమిషన్

సికింద్రాబాద్ డివిజన్‌లో హైదరాబాద్ స్టేషన్ వద్ద 10-01-2024న 8.42 గంటలకు రైలు నెం. 12759 (TBM-HYD) చార్మినార్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడం గురించి **చట్టబద్ధ విచారణ** జరుగుతుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి Ms. మాధవి, రైల్వే సేఫ్టీ కమిషనర్, సౌత్ సెంట్రల్ సర్కిల్, సికింద్రాబాద్‌వారు డివిజినల్ రైల్వే మేనేజర్ యొక్క కాన్ఫరెన్స్ హాల్, సంచాలన్ భవన్, సికింద్రాబాద్ వద్దపై ఘటనపై 12-01-2024న 10.30 గంటలకు చట్టబద్ధ విచారణ జరుపుతారు.

పైన పేర్కొన్న ప్రమాదానికి సంబంధించిన అవగాహన కలిగిన మరియు దానికి సంబంధించిన విషయాలను గురించి తెలిసిన మరియు సాక్ష్యం ఇవ్వాలనుకునే ప్రయాణికులు విచారణ తేదీన పై ప్రదేశం వద్ద ఆ విధంగా చేయవచ్చును లేదా ఈ దిగువ అధికారిక చిరునామా వద్ద ఆమెకు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

రైల్వే సేఫ్టీ కమిషనర్, సౌత్ సెంట్రల్ సర్కిల్, రైల్ నిర్మాణ్ భవన్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 025 లేదా ఫోన్ నెం. 040-27820104పై ఆమెను సంప్రదించవచ్చును.

A0039 జారీచేసినవారు : CPRO, దక్షిణ మధ్య రైల్వే.

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/247/2018 19-12-2023

Indian Overseas Bank
Versus
Shivani Enterprises And Another

To
(CD 1) **M/s. Shivani Enterprises Rep** by its Prop Mrs K. Balanjali, W/o. K. Srinivas, H.No.1-30-777/2, Shivanagar, Kanjali Guda, Alwal, Secunderabad-500 015
(CD 2) **Mrs. K. Balanjali W/o. K. Srinivas,** Prop: M/s Shivani Enterprises, H.No. 1-30-777/2, Shivanagar, Kanaji Guda Alwal, Secunderabad - 500 015, Also at R/o. H.No.20-52/2, Venkatapuram, Alwal, Secunderabad - 500 015

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)** in **OA/2469/2017** an amount of **Rs 26,13,434.93 (Rupees Twenty Six Lakhs Thirteen Thousand Four Hundred Thirty Four and Paisa Ninety Three Only)** along with pendentellite and future interest @ 24% Simple Interest yearly w.e.f **20-02-2018** till realization and costs of Rs. **0 (Only)** has become due against you (Jointly and Severally/ Fully/Limited.)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on**27/02/2024** at **10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 19/12/2023

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)

నేడు 'ఆర్టీసీ' పందెం కోడి వేలం

కరీంనగర్‌లోని ఆర్టీసీ డిపో-2 ఆవరణలో ఆర్టీసీ పర్యవేక్షణలో ఉన్న పందెం కోడి

కరీంనగర్ తెలంగాణచౌక్, జనవరి 11: రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సులో దొరికిన పందెం కోడిని శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు డిపో-2 ఆవరణలో వేలం వేయనున్నారు. నిబంధనల ప్రకారం లాస్ ఆఫ్ ప్రాపర్టీ కింద మరిచిపోయిన వస్తువుల గురించి సరైన ఆధారాలతో ఎవరూ రాకపోతే 24 గంటల తర్వాత ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు వేలం పాట నిర్వహించాల్సి ఉంటుందని డిపో-2 మేనేజర్ మల్లయ్య తెలిపారు. పందెం కోడి కోసం ఎవరూ రాకపోవడంతో శుక్రవారం వేలం వేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పాల్గొనవచ్చని సూచించారు. వచ్చిన మొత్తాన్ని ట్రెజరీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తామని తెలిపారు.

ఈసారికి ఓట్ ఆన్ అకౌంట్?

- రాష్ట్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తు
- నేటి సాయంత్రంలోగా ఆర్థిక శాఖ చేతికి వివరాలు

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఈసారి పూర్తి స్థాయి బడ్జెట్‌కు బదులు ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌పై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నది. ఈ నెల 9వ తేదీలోపు సమగ్రంగా ప్రతిపాదనలు పంపాలని కోరుతూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు 52 పేజీలతో కూడిన విధివిధానాలను అన్ని ప్రభుత్వ శాఖలకు పంపారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల ప్రతిపాదనలు సచివాలయానికి చేరాయి. వీటిని మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి శుక్రవారం సాయంత్రంలోగా ఆర్థిక శాఖకు అందజేయనున్నారు. బడ్జెట్ కోసం కొత్త ప్రతిపాదనలు ఏమీ పంపొద్దని ఆయా శాఖలకు ఆర్థిక శాఖ సూచించింది. కొత్త పథకాలకు అయ్యే వ్యయం ఎంత? అనే అంశంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలు మారిన నేపథ్యంలో గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలు కొనసాగించాలో వద్దో నిశితంగా పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్థికశాఖకు ప్రభుత్వం సూచించినట్టు తెలిసింది. కొత్త పథకాలను ఎప్పటి నుంచి అమలు చేయాలి? 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చవుతుంది? అనే అంశాలపై ఆర్థిక శాఖ అంచనాలు రూపొందిస్తున్నది. 2014 జూన్ 2 నుంచి 2023 డిసెంబర్ 30 వరకు కొత్తగా అమల్లోకి తెచ్చిన పథకాలు ఏమిటి? వాటి అమలు కోసం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఎంత ప్రతిపాదించారు? అందులో ఎంత ఖర్చు చేశారు? అనే వివరాలపై ఆర్థిక శాఖ దృష్టి సారించింది. పూర్తి స్థాయి బడ్జెట్‌కు సంబంధించిన ఫార్మాట్‌లోనే అన్ని శాఖల నుంచి ఆర్థిక శాఖ వివరాలు సేకరించింది. అయినప్పటికీ, ఈ సారికి ఓట్ ఆన్ బడ్జెట్‌కే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్టు విశ్వనీయ వర్గాల సమాచారం.

రోడ్డెక్కిన ప్రజాపాలనపై సీఎస్ ఆరా

- సమగ్ర విచారణ చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఆదేశాలు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజాపాలన దరఖాస్తులు రోడ్డు పాలైన ఘటనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సీరియస్ అయ్యారు. జీహెచ్ఎంసీలో అభయహస్తం దరఖాస్తు వివరాల అప్‌లోడ్‌లో తీసుకుంటున్న విధానాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కమిషనర్ రోనాల్డ్‌రోస్‌కు గురువారం ఆదేశాలు జారీ చేశారు. దాంతో కమిషనర్ హయత్‌నగర్, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో జరిగిన వ్యవహారంపై దృష్టి సారించారు. ఇప్పటికే హయత్‌నగర్ సర్కిల్ దరఖాస్తుల నిర్లక్ష్యంపై టీం లీడర్ మహేందర్‌పై వేటువేసిన కమిషనర్ రోనాల్డ్‌రోస్ .. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో టీం లీడర్ భార్గవ నారాయణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను కమిషనర్ ఆదేశించారు. హయత్‌నగర్ సర్కిల్‌లో దరఖాస్తులు బాలానగర్ ఫ్లైఓవర్ పడిన ఘటనపై పూర్తి విచారణ చేపట్టిన విచారణాధికారి రణజిత్ సదరు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ద్వారా సీల్డ్ కవర్‌లో కమిషనర్‌కు నివేదిక సమర్పించారు. ప్రాజెక్టు ఆఫీసర్ బలరాం, డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్ నిర్లక్ష్యం ఉన్నట్టు విచారణ రిపోర్టులో పేర్కొనట్టు తెలిసింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ విచారణ రిపోర్టు రావాల్సి ఉన్నది.

ఎన్ఎంసీ తనిఖీలకు సిద్ధమా?

- కొత్త మెడికల్ కాలేజీల పరిస్థితి ఏంటి?
- వైద్యాధికారులతో హెల్త్ సెక్రటరీ సమీక్ష

హైదరాబాద్ జనవరి 11 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఎన్ఎంసీ తనిఖీలకు సిద్ధంగా ఉన్నాయా అని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చొంగ్తూ ఆరా తీశారు. గురువారం ఆమె సచివాలయంలో మెడికల్ కాలేజీలపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో కాలేజీ పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ఏర్పాటు చేయబోయే ఎనిమిది కాలేజీల పనుల గురించి ఆరా తీశారు. త్వరలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని కాలేజీల పరిస్థితిపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

8 మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాళ్ల నియామకం

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): నూతనంగా ఏర్పాటు చేస్తున్న 8 మెడికల్ కాలేజీలకు డీఎంఈ త్రివేణి ప్రిన్సిపాళ్లను నియమించారు. కుత్బుల్లాపూర్ కాలేజీకి మురళీకృష్ణ, యాదాద్రికి శ్రవణ్ కుమార్, నర్సంపేటకు భిక్షపతి, నారాయణపేటకు రామకృష్ణ, ములుగుకు రాజేంద్రప్రసాద్, మెదక్‌కు రవీందర్, మహేశ్వరానికి సత్యనారాయణ, జోగులాంబ గద్వాలకు నవకల్యాణిని నియమించారు.

మార్చిలో 'యాదగిరిగుట్ట' బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, జనవరి11: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి 2024 వార్షిక క్యాలెండర్‌ను దేవస్థాన యంత్రాంగం గురువారం ఆవిష్కరించింది. ఆలయ బ్రహ్మోత్సవాలు మార్చి 11న స్వస్తివాచనంతో ప్రారంభమై 21న శతఘటాభిషేకంతో పరిపూర్ణం కానున్నాయి. అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభమై 25 వరకు కొనసాగనున్నాయి.

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.

Expression of Interest For Empanelment of Expert Resource Person (ERP) under CITD, Hyderabad

For Collaborating with

Domain experts from Academia, Industry, Startups for skilling/ re-skilling/ up-skilling / capacity building/ training in the areas of interest of CITD and emerging technologies.

Interested Professionals/Experts (serving or retired) may send their particulars to "The Principal Director, Central Institute of Tool Design, Balanagar, Hyderabad, PIN- 500037 by "Superscribing the Envelope with EoI No." either by speed post or by email at **training@citdindia.org** on or before **31st January 2024.**

For details and application format, please scan the QR:

Sd/-
PRINCIPAL DIRECTOR

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73912626	మైలపల్లి రమేష్	04-01-23	67000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
2	73901339	మైలపల్లి రమేష్	30-12-22	58000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
3	74086834	SK జియావుల్లా	28-03-23	18300	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
4	74026768	అనిల్ కుమార్	01-03-23	21600	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
5	73994205	గోపాల్‌శెట్టి అవినాష్	14-02-23	250000	0045-చందా నగర్-హైదరాబాద్	24-01-2024 3.30 PM
6	73367319	అయలసోమయాజుల శిరీష (నామినీ - అయలసోమయాజుల సుబ్రహ్మణ్య రామ్)	30-12-21	140000	0045-చందా నగర్-హైదరాబాద్	24-01-2024 3.30 PM
7	73293392	మహమ్మద్ యూసుఫ్	28-10-21	2168000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
8	74176983	అనిసా జెబాషా మహీన్	08-05-23	155000	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	23-01-2024 3.30 PM
9	73970422	రజత గబ్బేట	02-02-23	483000	0375-హన్మకొండ	22-01-2024 3.30 PM
10	72409567	వసంత్ కుమార్ పుస్తే	05-02-20	2049583	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	22-01-2024 3.30 PM
11	72162074	పతులాది నర్సింగ్ రావు	14-08-19	483269	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	22-01-2024 3.30 PM
12	73375635	నాగదాసరి రాజు	06-01-22	100400	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	22-01-2024 3.30 PM
13	73450819	సమీమ్ ఉల్లాఖాన్	15-03-22	116000	0518-కరీంనగర్	22-01-2024 3.30 PM
14	72198804	రాఘవేంద్ర సత్యనారాయణ గూడూరు	09-09-19	65287	0642-S R నగర్-హైదరాబాద్	23-01-2024 3.30 PM
15	73401136	శ్రీలక్ష్మి రామినేని	31-01-22	998500	0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	23-01-2024 3.30 PM
16	73445863	శ్రీలక్ష్మి రామినేని	10-03-22	747000	0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	23-01-2024 3.30 PM
17	74253630	జి రాజేష్ ఖన్నా	03-06-23	81000	0700-బాలానగర్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
18	73352049	శ్రీధర్ వి	18-12-21	75000	0700-బాలానగర్-హైదరాబాద్	22-01-2024 3.30 PM
19	73300700	శ్రీశైలం పల్లె	03-11-21	380000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	23-01-2024 3.30 PM
20	73730920	సిలివేరి రాజ్ కుమార్	27-09-22	126600	0982-నిజామాబాద్	22-01-2024 3.30 PM
21	73928607	తుడిమే హనుమయ్య	12-01-23	73500	0982-నిజామాబాద్	22-01-2024 3.30 PM
22	74139711	సిలివేరి రాజ్ కుమార్	24-04-23	55500	0982-నిజామాబాద్	22-01-2024 3.30 PM
23	73576212	సంగెం గోవర్ధన్ రెడ్డి	18-06-22	101000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	23-01-2024 3.30 PM
24	73112834	బొమ్మెర ప్రవీణ్	06-07-21	90000	1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్	25-01-2024 3.30 PM
25	73910433	జి శివనాథ్ యాదవ్	04-01-23	185000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-01-2024 3.30 PM
26	73133972